సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 14, ఫిబ్రవరి 2025 పేజీలు - 8

### పెద్దగూడెం గ్రామంలో
# సిసి రోడ్డు పనులు ప్రారంభం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రూ. 10 లక్షల ఎన్ఆర్ జీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను గురువారము ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పకీరు మల్లారెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు పక్కీరు నర్సి రెడ్డి, పంచాయతీ సెక్రటరీ అరుణ, నాయకులు కందాడి యాదిరెడ్డి, గట్టు రాంరెడ్డి, మన్నే ప్రభాకర్ రెడ్డి, కాసుల మల్లేష్, బాబా పాల్గొన్నారు.

# అష్టోత్తర శతఘటాభిషేకముతో ఉత్సవాలు పరిసమాప్తి

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయం అయిన పాత గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించబడినవి. గురువారం రోజు ఉదయం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యారాధనల అనంతరము మూలవరులకు ఉత్సవ వరులకు ఉదయం 10 గంటలకు శ్రీ స్వామివారి అష్టోత్తర ఘటాభిషేకము మహాదాశీర్వచనము, పండిత సన్మానము ఉత్సవ పరిసమాప్తి గావింపబడినది. ఈ ఉత్సవములను ఆలయ ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు, అర్చకులు, యజ్ఞా చార్యులు, వేద పండితులు, పారాయనీకులు పాంచరాత్రాగమ అనుసారముగా నిర్వహించినారు. ఈ వేడుకలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, ఆలయ ఈవో ఏ.భాస్కరరావు, ఉప కార్య నిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వాణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అష్టోత్తర శత ఘటాభిషేకము ప్రత్యేకత బ్రహ్మోత్సవములలో శ్రీ స్వామివారికి ఉత్సవమూర్తులకు, మూలవరులకు, వేదమంత్ర పటనములతో, పంచామృతములతో, పల రసములతో, పరిమళ సుగంధ ద్రవ్యములతో, మంత్ర పూత జలములతో అష్టోత్తర శత ఘటాభిషేక కైంకర్యము ఎంతో మహిమాన్వితముగా నిర్వహింపబడును. ఉత్సవ పరిసమాప్తి సూచకముగా ఈ వేడుక నిర్వహించుట ఎంతో విశేషమైయున్నది.



### ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు
# ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలి
## ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి






**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్, వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి చెప్పారు. నామినేషన్‌ల ఉపసంహరణ అనంతరం గురువారం ఆమె ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్లతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు పాఠశాల సమయాలలో ప్రచారం చేయడం నిషిద్ధమని, అనుమతుల కోసం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గం పరిధిలో ఉండే ఆయా జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో అనుమతులు తీసుకోవచ్చని తెలిపారు. మొత్తం నియోజకవర్గానికి సంబంధించిన అనుమతులను నల్గొండ ఆర్ఓ ద్వారా తీసుకోవచ్చని చెప్పారు. ముఖ్యంగా వాహనాలు, ర్యాలీలకు సంబంధించిన అనుమతులు ఆయా జిల్లాలలో తీసుకోవచ్చని తెలిపారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోలింగ్ ఏజెంట్ల నియామకం, కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు వెంటనే సమర్పించాలని, గుర్తింపు కార్డులకు ఫోటోలను వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ నెల 10న ప్రచురించిన ఓటరూ జాబితా ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల వివరాలను ఆమె అభ్యర్థులకు తెలియజేస్తూ 25797 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. నల్గొండ సమీపంలోని ఆర్జాల భావి వద్ద ఉన్న గోదాంలో స్ట్రాంగ్ రూమ్‌తో పాటు, ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని అక్కడే ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గట్టి బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని, అభ్యర్థులు ర్యాలీలు, సమావేశాలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని, అలాగే కాన్వాసింగ్ వెహికల్స్ కు సైతం ముందే అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎన్నికల ఏజెంట్లను నియామకంలో ఎలాంటి నేరచరిత లేని వారిని ఎంపిక చేయాలని అన్నారు. అభ్యర్థుల వద్ద ఎలాంటి లైసెన్స్ ఆయుధాలు ఉన్న ముందే డిపాజిట్ చేయాలని, ఎన్నికల నిబంధనల ప్రకారం ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు లౌడ్ స్పీకర్ల కు అనుమతి ఉంటుందని,కౌంటింగ్ సందర్భంగా మూడంచల భద్రత ఉంటుందని, సీసీటీవీ కెమెరాల నిఘాలో భద్రతను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ప్రజాప్రతినిధ్య చట్టం 127 ప్రకారం ప్రచురించే కరపత్రాలు, వాటి నియమ నిబంధనలు, అలాగే మీడియా సర్టిఫికేషన్ కమిటీ ద్వారా తీసుకునే అనుమతులపై వివరించారు. ప్రతి అభ్యర్థి ఎన్నికల నియమాలని తూ.చా తప్పకుండా పాటించాలని, లేనట్లయితే ఎన్నికల నియమావళిని ఉల్లంఘన కింద చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా 25 టేబుళ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి అభ్యర్థి ఒక ఏజెంట్‌ను ఒక టేబుల్‌కు నియమించుకోవచ్చని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

### చిరు వ్యాపారుల కార్మిక సంఘం ఆధ్వర్యంలో
# పురపాలక కమిషనర్‌కి వినతి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ చిరు వ్యాపారుల కార్మిక సంఘం ఐఎన్టీయూసీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారుల సమస్యల పై స్థానిక మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహా రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచందర్, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్యలు మాట్లాడుతూ రోడ్డుకి ఇరువైపులా చిరు వ్యాపారులు సుమారు 300 మంది ఉన్నట్లు తెలిపారు వారి జీవనోపాధికి దాదాపు 35 సంవత్సరాల నుండి అన్ని రకాల చిరు వ్యాపారస్తుల కుటుంబాలు దీనిపైనే ఆధారపడి జీవిస్తున్నట్లు తెలిపారు చౌటుప్పల్ పట్టణంలో ఉన్న చిరు వ్యాపారస్తులకు గడువును పెంచాలని, తాత్కాలిక స్థలాన్ని కేటాయించాలని మున్సిపల్ కమిషనర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కాంగ్రెస్ మండల మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఆరిఫ్, చిరు వ్యాపారుల సంఘం మహిళా సభ్యులు భారతమ్మ, సుగుణమ్మ, శంకరమ్మ, అండాలు, బాలమణి, రాములమ్మ పాల్గొన్నారు.

# ఘనంగా తిరుప్పావాడ స్వర్ణగిరిలో



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం. స్వామివారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది. అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని, లడ్డు, వడ, తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. వేదమంత్రోచ్ఛారణలతో అర్చించి కర్పూరమంగళ హారతులు సమర్పించారు.

# వెదిరే విజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్న వెదిరే బ్రదర్స్





మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెదిరే విజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను బుదవారం రాత్రి కొంపల్లీలోని ఆయన నివాసంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని గజమాలతో సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు శాలువాతో ఘనంగా సన్మానించారు. జీడిమెట్ల దశరథ మోగుదాల శివ ఆధ్వర్యంలో ఫోటోతో కూడిన జ్ఞాపకను అందజేశారు. అనంతరం పుట్టిన రోజు నాడు నిరుపేద కుటుంబానికి ఆసరగా ఉండాలని తమ తల్లి స్ఫూర్తితో బలమైన సంకల్పంతో గ్రామానికి చెందిన జీడిమెట్ల పార్వతమ్మ కూతురు పూజ భార్య భర్తలు ఇద్దరు టీబీ తో అనారోగ్యంతో బాధపడుతున్నారు.వారికి ఒక చిన్నారి పాప ఉండి నడవలేని స్థితిలో ఉన్న అమ్మాయి పూజని చూసి చెల్లించి పోయి తన సోదరుడు వేదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ మేఘ రెడ్డి స్పందించి పది వేల రూపాయలను పంపించాగా తన చేతుల మీదుగా గ్రామస్తులతో కలిసి రూ.10,000/- ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు.ఆర్థిక సహాయం చేసిన వేదిరే బ్రదర్స్ మా గ్రామంలో పుట్టడం అదృష్టమని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోయపర్తి ప్రసాద్, మోగుదాల శివ,సూర శంకర్, మోగుదాల లింగస్వామి(శంభు), బాజ మనోజ్, జీడిమడ్ల దశరథ, వడ్డేపల్లి దుర్గాప్రసాద్, జీడిమెట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహంలో అన్నదాన కార్యక్రమం

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పట్టణంలోని జీప్సీ అనాథ బాలల వసతి గృహంలోని బాలలకు మల్లికంటి పద్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు మల్లికంటి నాగరాజుమమత దంపతులు గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాథ పిల్లలకు అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో సామాజిక కార్యకర్తల ఆకుల రాముిరజని, సిరికొండ లక్ష్మీనారాయణ, కోటయ్య,సాయి,ప్రిన్సిపల్ ధన్‌పాల్ చిన్న పాల్గొన్నారు.



### సమాజం మార్పునకు యువత నడుం బిగించి

# డ్రగ్స్ అనే మహమ్మారిని తరిమికొట్టాలి

## డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి




మునుగోడు, మేజర్‌న్యూస్ : సమాజం మార్పునకు యువత నడుం బిగించి డ్రగ్స్ అనే మహమ్మారిని తరిమికొట్టాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, మిర్యాల భరత్‌లు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన సే నో టు డ్రగ్స్-2025 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ మహమ్మారి పల్లెలను సైతం చుట్టుముట్టి పేద,మధ్యతరగతి కుటుంబాలను చిన్నాభిన్న చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గతంలో విద్యార్థులలో, యువతలో మార్పు తీసుకురావాలని గంజాయి, డ్రగ్స్ మీద అవగాహన కార్యక్రమాలు పోలీసు శాఖ వారితో కలిసి సంయుక్తంగా నిర్వహించామని గుర్తు చేశారు. ప్రస్తుత సమాజంలో చెడు అలవాట్లకు, డ్రగ్స్ మహమ్మారికి యువత, విద్యార్థులు దూరంగా ఉండి సమాజంలో మార్పుకు తమ వంతు కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో గంజాయి, డ్రగ్స్ వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలు చేపడతామని యువత కూడా తమ బాధ్యతగా సమాజం మార్పునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు బొడ్డుపల్లి నరేష్, గణేష్, ఎండి సిద్ధిక్, నరబోయిన స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సన్ షైన్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం





చండూరు, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీలోని సన్ షైన్ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా ఉపాధ్యాయని ఉపాధ్యాయులుగా వారి యొక్క ప్రతిభా పాటవాలను అబ్బురపరిచే విధంగా కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు రాజకీయ నాయకుల వేషధారణలతో, ఉపన్యాసాలతో అలరించారు. అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులు ఎంఈఓ, డిఈఓ, కలెక్టర్, ఎస్పీ తదితర వేషధారణలతో పాఠశాలలో ప్రతి తరగతిని పర్యవేక్షిస్తూ పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ ఎటువంటి కార్యక్రమాలతో విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయుల యొక్క, అధికారుల యొక్క ప్రజాప్రతినిధుల యొక్క బాధ్యతలు తెలుసుకునే అవకాశం కలుగుతుందని దీని ద్వారా పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు భవిష్యత్తులో సమాజంలో ఎలా మెలగాలో ఏ విధంగా ముందుకు సాగాలో ఏది మంచి ఏది చెడు అనే విషయాలు తెలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్, వినయ్, లతీఫ్ పాషా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఒక్కరోజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ ప్రీస్కూల్ పిల్లలకు ఆట వస్తువులు బహూకరణ



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని గూడపూర్ గ్రామానికి చెందిన గుది మెలతిరుమల్ (జి.టీ) శ్రీనివాస్ దంపతులు, కుటుంబ సభ్యులు గురువారం గూడపూర్ 2 అంగన్వాడి కేంద్రం ప్రీస్కూల్ పిల్లలకు ఆట వస్తువులను, పిల్లలు పడుకోవడానికి చాపలు, పిల్లలకు స్నాక్స్ బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో ప్రీ స్కూల్‌లకు అవసరమే వస్తువులు ఏమైనా ఇంకా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. త్వరలో పిల్లలకు ఎదుగుదలకు పౌష్టిక ఆహారాన్ని కూడా అందిస్తామన్నారు. ఆట వస్తువులను బహుకరించిన జి.టీ శ్రీనివాస్ కుటుంబ సభ్యులను అంగన్వాడి సూపర్వైజర్, టీచర్ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మిర్యాల నాగమణి, అంగన్వాడీ టీచర్ కవిత, ఆయా చంద్రకళ, జిటీ మాధవి, జిటీ హర్ష పాల్గొన్నారు.

# ఎన్నికల నియమ నిబంధనలను పాటించాలి

## ఎంపీడీవో ఝాన్సీ రాణి



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఎన్నికల నియమా నిబంధనలో పాటించాలని తుర్కపల్లి ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పి.ఝాన్సీ లక్ష్మీబాయి అధ్యక్ష తన మండల స్థాయి రాజకీయ పార్టీ ప్రతినిధులతో మండల ప్రాదేశిక నియోజక వర్గం సభ్యులు, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గం సభ్యుల పోలింగ్ స్టేషన్లో జాబితా పై సమీక్ష సమావేశాన్ని, నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రాదేశిక సెంటర్లపై ప్రభుత్వం నియమ నిబంధన ప్రకారం ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, అఖిలపక్ష పార్టీల నాయకులతో క్లుప్తంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, సిపిఎం మండల పార్టీ కార్యదర్శి పోతరాజు జహంగీర్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, సూపరిండెంట్ జే.వినోద్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీటీసీ

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం నడికూడ గ్రామానికి చెందిన యువ నాయకులు బైరెడ్డి తిరుమల్ రెడ్డి - రమణ ఏకైక పుత్రిక "వెన్నెల-అరుణ్ కుమార్ రెడ్డి" వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రవి కుమార్, కంచర్ల విజయేంధర్ రెడ్డి, నడికూడ మాజీ సర్పంచ్ అయితరాజు జానయ్య, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ మండల నాయకులు గుండెబోయిన కిరణ్ కుమార్ యాదవ్, బొమ్ము అశోక్ యాదవ్, టంగుటూరి సాగర్, వంటెద్దు శ్రీకాంత్ రెడ్డి, అంజయ్య, షేక్ జాని, సాయి పాల్గొన్నారు.

# మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దోసపహాడ్ మూసీ నుండి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను అనంతారం క్రాస్ రోడ్డు వద్ద పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోపికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వృద్ధురాలి మెడలో పుస్తెలతాడు అపహరణ



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : వృద్ధురాలి మెడలో పుస్తెలతాడు అపహరణ జరిగిన సంఘటన మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై కస్తాల గోపికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కీత పిచ్చమ్మ పొలం వద్దకు వెళ్తుండగా నాగార్జునసాగర్ కాలువ కట్టపై సైకిల్ మోటర్‌పై ఎదురుగా వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఆమెను మాటల్లో పెట్టి మెడలోని పుస్తెలతాడు లాక్కెల్లినట్లు బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య



రాజపేట, మేజర్‌న్యూస్ : ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ అనిల్ కుమార్ వివరాల ప్రకారం రఘునాథపురం గ్రామానికి చెందిన బిట్ల రమేష్ ఒక ఇల్లు అద్దెకు తీసుకుని హోటల్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతని పెద్ద కుమారుడు పవన్(25) అనారోగ్య సమస్యలు,ఆర్థిక ఇబ్బందులకు గురై మనస్థాపంతో గురువారం హోటల్ తెరవడానికి వెళ్లి హోటల్ గదిలో లుంగీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.సమాచారం తెలుసుకున్న ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అయోడిన్ ఉప్పు పై అవగాహన కార్యక్రమం




గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడు మండలం పిట్టలగూడెం, తేనెపల్లి గ్రామాలలో ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ వారి ఆధ్వర్యంలో, ఆశీర్వాద కార్యక్రమంలో భాగం గా అయోడిన్ ఉప్పు పౌష్టికాహారం యొక్క ఉపయోగాలు. గర్భిణీ స్త్రీలకు, బాలింత తల్లులకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలు, నష్టాలు కలుగుతాయో సాంస్కృతిక గాన కళాకారుల చేత వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సురేష్ బాబు, ఓఆర్‌డబ్ల్యు బొమ్మ వెంకన్న, ఆశ వర్కర్స్ ప్రభావతి, వెంకటమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### శ్రీ లింగ బసవేశ్వర స్వామి

# బ్రహ్మోత్సవాల పై సమీక్ష సమావేశం



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని పడమటి సోమవారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 22,23,24 తేదీల్లో జరిగే స్వామి వారి బ్రహ్మోత్సవాలపై ఆర్డీవో కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తుంటారు కాబట్టి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. అత్యంత వైభవంగా నిర్వహించే స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా రవాణా సౌకర్యాలు హెల్త్ క్యాంపులు పోలీస్ పికెటింగ్ మంచినీటి సౌకర్యాలను అదేవిధంగా పారిశుధ్య,శానిటైజర్ విషయంలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీధర్, ఎంపిఓ మాజీద్, ఆలయ ఏఈ నరేందర్ రెడ్డి, సీఐ ప్రభాకర్ రెడ్డి, ఎస్ఐ రమేష్, విద్యుత్ శాఖ ఏఈ మనోహర్ రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ సంధిగారి బసవయ్య, ధర్మకర్తలు ఆలేటి బలరాం, నడికుడి వెంకటేష్, ఆల్వా గోపాల్ రెడ్డి, వంటల శ్రీశైలం, గోరుకంటి సుజాత, కొమ్మ గోని భాస్కర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్,మాజీ సర్పంచ్ తలబోయిన జంగయ్య యాదవ్ భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆల్వా మోహన్ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ వీరారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆల్వా రామకృష్ణారెడ్డి, ఆలేటీ రాంకొండల్, ఆల్వా బలవంత రెడ్డి, వివిధ శాఖల అధికారులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సంతోష్‌బాబు ప్రాణత్యాగం యువతకు స్ఫూర్తికావాలి

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : మహావీరచక్ర కల్నల్ సంతోష్‌బాబు ప్రాణత్యాగం యువతకు స్ఫూర్తికావాలని ఆయన సతీమణి బిక్కుమల్ల సంతోషి తెలిపారు. గురువారం మహావీరచక్ర సంతోష్‌బాబు 42వ జయంతి సందర్భంగా వాసవిక్లబ్, వాసవి యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కల్నల్ సంతోష్‌బాబు చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ క్యాంప్‌ను ప్రారంభించారు. పేదలకు అన్నప్రసాదం నిర్వహించి మాట్లాడారు. కల్నల్ సంతోష్ బాబు స్ఫూర్తిని, ఆయన ఆశయాలను నెరవేర్చటానికి ముందుంటామని వాసవి క్లబ్స్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సూర్యాపేట జిల్లా మేనేజింగ్ కమిటి సభ్యులు తోట శ్యాంప్రసాద్ మాట్లాడుతూ కల్నల్ సంతోష్‌బాబు వీరమరణం పొంది ఐదు సంవత్సరాలు గడిచిన సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా రక్తదాన శిభిరంలో యువత ఎక్కువగా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ రీజియన్ సెక్రటరీ యామా సంతోష్, యూత్‌క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ, వాసవి క్లబ్ అధ్యక్షులు మంచాల శ్రీనివాస్, సింగిరికొండ రవీందర్, పబ్బతి వేణుమాదవ్, బిక్కుమల్ల కృష్ణ, పబ్బతి ప్రవీణ్‌కుమార్, గుమ్మడవెల్లి శ్యాంసుందర్, మిర్యాల సుధాకర్, మైలవరపు సతీష్, చల్లా లక్ష్మయ్య, తల్లాడ శ్రీనివాస్, గుండా శ్రీధర్, పీవీ లక్ష్మీనారాయణ, శ్రీరంగం రాము, రతన్ తదితరులు పాల్గొన్నారు.



### వైభవంగా

# శ్రీసీతారాచంద్రస్వామివారి కళ్యాణ మహోత్సవం



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణ పరిధిలోని ఫణిగిరిగుట్టపై స్వయంగా వక్తగా వెలసిన శ్రీసీతారాచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం గురువారం తెల్లవారుజామున అర్చకులు వైభవంగా నిర్వహించారు. మేళతాళాలతో స్వామి వారిని గుట్టపై నుండి కళ్యాణ వేదికకు తరలివచ్చారు. మొదట 108 దివిటీలతో ఎదుర్కొలు ఉత్సవం జరిగింది. స్వామివారి వైపు అర్చకులు మురళీకృష్ణమాచార్యులు, అమ్మవారి వైపు యాగ్నీకులు వేదాంతం మోహనకృష్ణమా చార్యులు ఎదుర్కోలు ఉత్సవాన్ని చెలోక్తులతో ఆద్యంతం వైభవంగా నిర్వహించారు.ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి ముత్యాల తలంబ్రాలు,పట్టు వస్త్రాలు స్వామివారికి సమర్పించారు.తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో స్వామివారికి,అమ్మవారికి జిలకరను అర్చకులు స్వాములు అలంకరించారు.మొదట విశ్వక్సేన రాధాన, వాసుదేవ పుణ్యహవాచనం చేసిం కంకణ, దారణనుఅర్చకులు వేదోక్తంగా నిర్వహించారు.పాదప్రక్షాళన చేసి అమ్మవారి మెడలో మంగళ సూత్రాన్ని అలంకరింపజేశారు. గుట్టు కింద కళావేదికపై రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం వారిచే డ్యాన్స్ బేబీ డ్యాన్స్ అద్యంతం ఉర్రూతలూగించింది. మధ్యాహ్నం 12 గంటలకు సీతారాచంద్రస్వామివారి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. గట్టుమీద అన్నమయ్య భజనమండలి,గీత గోవిందం భజన మండలి వారిచే భజన కార్యక్రమం అద్యంతం రసరమ్యంగా సాగింది.రామా విడువను నిన్ను, మనసారా హరిభజన చేయరా కీర్తనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. స్వామివారి కళ్యాణో త్సవం సందర్భంగా గుట్టపై మంచినీటి సౌకర్యం, ప్రథమ చికిత్స కేంద్రం,ప్రసాద వితరణను ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో పుర ప్రముఖులు,స్థానాచార్యులు,అర్చకులు,ఆలయ అభివృద్ధి సమితి సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.


# బహిరంగ ప్రకటన

ఇందు మూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లైంట్ అగు నంద్యాల త్రివేణి తండ్రి వెంకటేశ్వర్లు గ్రామం భీమనపల్లి మండలం మాడుగుల పల్లి నల్లగొండ జిల్లా సూచనల మేరకు ఇచ్చు ప్రకటన ఏమనగా నా క్లైంట్ అగు నంద్యాల త్రివేణి తండ్రి వెంకటేశ్వర్లు మరియు నంద్యాల వెంకటేశ్వర్లు అలియాస్ ఎలీషా రావు తండ్రి యుద్దయ్య సర్టిఫికెట్స్ మరియు ప్లాట్ చర్చి రిజిస్ట్రేషన్ బాండ్స్ అనుముల నుండి హాలియాకు వస్తుండగా 6 -2 -2025 నాడు బైక్ మీద వస్తుండగా పోయినవి. నంద్యాల త్రివేణి పదవ తరగతి మార్చి 2010 రూల్ నెంబర్ 1 0 27 10 81 07. ఇంటర్మీడియట్ మార్చి 2012 రూల్ నెంబర్ 12 21 24 52 0 5. డిగ్రీ మార్చి/ఏప్రిల్ 2016 రూల్ నెంబర్ 40 73 13 44 55 02. ఎలీషా రావు పాస్టర్ క్రైస్ట్ ఇవాంజికల్ లూథరన్ మినిస్ట్రీస్ (సొసైటీ నెంబర్ 13/2003) తిరుమలగిరి చర్చి స్థలం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్ 1608 అండ్ 2007 పేరూరు శివారు మదారి గూడెం చర్చి స్థలం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్ 47 5 అండ్ 2013. తిరుమలగిరి హద్దులు తూర్పు బజారు పడమర అమ్మిన వారు ఖాళీ స్థలం ఉత్తరం సాగం కోటిరెడ్డి దక్షిణం బజారు (484 చదరపు గజాలు) మదర్ గూడెం హద్దులు ప్లాట్ నెంబర్ 25100 చదరపు గజాలు తూర్పు 24 ఫీట్ల రోడ్డు పడమర 24 ఫీట్ల రోడ్డు ఉత్తరం ప్లాట్ నెంబర్ 25 కాలి స్థలం దక్షిణం రెక్కల కనకమ్మ వ్యవసాయం భూమి.

**ఎస్.యాదయ్య, బిఎల్ఎల్‌బి**
**అడ్వకేట్ నల్గొండ, ఎవరికైనా దొరికితే ఈ ఫోన్ నెంబర్లకు తెలుపగలరు.**
**9949883281, 7702384959.**

# బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : వరంగల్ -ఖమ్మం -నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కార్యశాలను గురువారం కోదాడ బులియన్ మర్చంట్ అసోసియేషన్ ఆఫీస్‌లో బోలిశెట్టి కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా పార్టీ సీనియర్ నాయకులు గార్లపాటి జితేంద్రకుమార్ పాల్గొని మాట్లాడుతూ బీజేపీ పార్టీ ఎమ్మెల్సీఅభ్యర్థి పులి సర్వోతంరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించుకోవాలని, కేంద్ర ప్రభుత్వం ఉద్యోగస్తుల ఆదాయ పన్ను 12లక్షలకు పెంచడం వలన ఉపాధ్యాయులకు ఎంతో మేలు జరిగింది అని ఉన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఎమ్మెల్సీ కన్వీనర్ శ్రీలతారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కి రాజు యశ్వంత్, కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాలా నారాయణ, కోదాడ బీజేపీ సీనియర్ నాయకులు నూనె సులోచన, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ యదా రమేష్, కోదాడ పట్టణ బీజేపీ అధ్యక్షులు గోదేశీ లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సాతులూరి హనుమంత రావు, కోదాడ నియోజకవర్గ పరిధిలోనీ మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు కార్యశాలలో పాల్గొన్నారు.

### దాస్ సేవా సమితి ఆధ్వర్యంలో

# పలు పాఠశాలలకు మైక్ సెట్‌లు, లేజర్ ప్రింటర్స్ అందజేత




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : పేద విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వ బడిలో విద్యార్థులు కూడా ఉన్నత స్థాయిలో రాణించాలని ఉద్దేశంతో దాస్ సేవాసమితి మౌలిక సదుపాయాల నిమిత్తం పలు పాఠశాలలకు అందజేస్తున్నట్లు దాస్ సేవా సమితి అకౌంటెంట్ బాసాని నరేష్, గద్ద సాయి కిరణ్ పేర్కొన్నారు. చౌటుప్పల పురపాలక కేంద్రంలోని చిన్న కొండూరు రోడ్డు నందుగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో వివిధ పాఠశాలల (చౌటుప్పల్ చిట్యాల పోచంపల్లి నారాయణపురం మండలాల) 16 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకి దాస్ సేవాసమితి ఆధ్వర్యంలో మైక్ సెట్‌లను, లేజర్ ప్రింటర్లను మండల విద్యాధికారి ఈ. గురువారావు చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గురువారావు, మండల నోడల్ అధికారి నరసింహారావులు మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం, ఆహారం వివిధ సామాజిక బాధ్యతలపై దాస్ సేవా సమితి చేస్తున్న కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుని కుటుంబానికి భరోసా



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మండల పరిధిలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పల్సం గణేష్ ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించారు. వారి కుటుంబానికి ఆర్థిక ఇబ్బందుల దృశ్య బిఆర్ఎస్ గ్రామ శాఖ సభ్యులందరూ కలసి సమకూర్చి 40 వేల రూపాయలు దశదిన కర్మ రోజున వారికి అందజేశారు. గురువారం భారత రాష్ట్ర సమితి చౌటుప్పల మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకుని కుటుంబానికి భరోసాగా ఉండాలని 10,000రూ. ఆర్థిక సహాయాన్ని వారి భార్యకు చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలోయాదాద్రి భువనగిరి జిల్లాభారత రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ అల్మాసిపేట కృష్ణ, మండల ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు, మెట్టు మహేశ్వర్, ఆ గ్రామ పార్టీ నాయకులు చెన్నగోని రామస్వామి, పల్చం రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# భారత రాష్ట్ర సమితి గ్రామ శాఖ సమావేశం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : స్థానిక సంస్థ ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి చౌటుప్పల్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం చౌటుప్పల మండల పరిధిలోని జై కేసారం గ్రామంలో భారత రాష్ట్ర సమితి గ్రామ శాఖ సమావేశాన్ని సావిరెడ్డి జనార్దన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ లు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి గెలుపు కొరకై ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన గుత్త బాల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా భారత రాష్ట్ర కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ దొడ్డి శ్రీశైలం ఆ గ్రామ పార్టీ నాయకులు కోర్పూరి లింగయ్య, పెడకంటి లింగస్వామి, మల్లేష్, రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### ఆదర్శ పాఠశాలల ఇంటర్మీడియట్ విద్యార్థులకు

# మధ్యాహ్న భోజన వసతి కల్పించాలి

### ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : మోడల్ స్కూల్స్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వసతి కల్పించాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్స్ జిల్లా అధికారి, డిప్యూటీ డైరెక్టర్ గురు ప్రసాద్‌కి చింతపల్లి మండల




కేంద్రంలో వినతి పత్రం అందజేయడం జరిగింది అని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలు ప్రారంభించి సంవత్సరాలు గడుచున్నప్పటి కూడా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంవసతి కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు మాదిరిగా వ్యవహరించడం జరుగుతుందని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉదయం తిని తినక పాఠశాలకు చేరుకుంటే మధ్యాహ్నం సమయానికి కూడా భోజనం అందని పరిస్థితి నెలకొందని, ఆ పరిస్థితుల్లోనే అర్ధాకలితో అలమటించాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేటి బాలలే రేపటి పౌరులను చెబుతున్నారు తప్ప, ఆచరణలో తీసుకురావడంలో విఫలమయ్యారని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విద్యార్థి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నిరుడు. అంజయ్య, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఆశ్రని, ఎస్ఎఫ్ఐడివిజన్ అధ్యక్షలు రామావత్ లక్ష్మణ్,నేరల్ల పల్లి జై చరణ్, గణేష్, బ్రహం పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన పోలిశెట్టి అనిల్ కుమార్



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణ అర్బన్ కాలనీకి 1వ వార్డుకు నిరుపేద కుటుంబానికి చెందిన కీ”శే” కుందారపు శ్రీనివాస్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చనిపోవడం జరిగింది. పోలిశెట్టి అనిల్ కుమార్ గారు మాజీ కౌన్సిలర్ జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ పోలిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా 5000/- రూపాయలు వారి భార్య కుందారపు ఇందిరా ఆర్థిక సాయం చేయడం జరిగింది. భవిష్యత్తులో వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వస్తువుల అభినయ్ పద్మారావు వీరేశం రమేష్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



మునగాల మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని ముకుందా పురం గ్రామంలో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో కోదాడ మండలం కాపుగల్లు గ్రామానికి చెందిన నల్లూరి లక్ష్మయ్య మూడవ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు నల్లూరి రవి. గురువారం ఆశ్రమంలో ఉన్న అనాధలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఇలా మా నాన్నగారి వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని. ఆడంబరాలకు పోయి. అనవసరమైన ఖర్చులు పెట్టే బదులు ఇలా నిరాధారణకు గురైన వారికి ఇలాంటి వర్ధంతులు. పుట్టినరోజులు వివాహ వార్షికోత్సవ సందర్భంగా. ఇలాంటి ఆశ్రమంలో ఉన్న వృద్ధుల మధ్య జరుపుకోవడం వల్ల వారికి మంచి ఆహారాన్ని అందించిన వారమవుతామని అదే విధంగా వారికి కూడా మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో. నల్లూరి రవి సునీత దంపతులు వారి పిల్లలు గణేష్ నిఖిత లక్ష్మయ్య కూతురు పంగులూరి. రాధ. ప్రసాద్ దంపతులు ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణం, వజ్రతేజ రైస్ మిల్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ చిట్టిపోలు యాదగిరి కుమారుడు హేమంత్ -అనూహ్య వివాహ వేడుక మహోత్సవంలో పాల్గొని నూతన వధూ-వరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటి రెడ్డి. మాజీ ఎమ్మెల్యేలు నోముల భగత్ కుమార్, నల్లమోతు భాస్కర్ రావు, కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహా రెడ్డి, రెగట్టే మల్లికార్జున్, సాదం సంపత్ కుమార్, జిల్లా నాయకులు మందడి సైదిరెడ్డి, కామెర్ల జానయ్య, పిడిగం నాగయ్య. నల్గొండ సుధాకర్, వడ్డే సతీష్ రెడ్డి, సురబి రాంబాబు, చాపల సైదులు, మురళి, పొదిల్ల శ్రీను, కారంపూడి రాజు, బొమ్మి శెట్టి ఆంజనేయులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ భూనీల సమేత

# శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు

### ఆకట్టుకున్న మహిళల కోలాటాలు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని పెద్ద రావులపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ భూనీల సమేత శ్రీ రంగనాయక స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలను దేవాలయ చైర్మన్ జెడల అంజయ్య మరియు ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారము రథోత్సవ కార్యక్రమాన్ని మహిళల కోలాటాలతో, డప్పు వాయిద్యాలతో గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా దేవాలయంలో పూర్ణాహుతి, చక్ర స్నానం, ఆశీర్వచనం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మట్ట బాలమని సుదర్శన్, మాజీ ఎంపిటిసి చిలక బుచ్చయ్య, దేవాలయం కమిటీ వైస్ చైర్మన్ చేగూరి ప్రభాకర్, ధర్మకర్తలు చెన్న బత్తిని భూషణ్, గుర్రాల శంకరయ్య, ఏనుగు కొండల్ రెడ్డి, పల్లా విష్ణువర్ధన్ రెడ్డి, పెద్ద బోయిన రామకృష్ణ, కందాల గణేష్, మరి పాల యాదయ్య, సంగెం గణేష్, మోటే బాలు, పంతంగి భానుప్రకాశ్ చారి, వర్కాల భానుచందర్, ఏనుగు సుదర్శన్ రెడ్డి, జడల శివ, అర్చకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# చేనేత కళాకారులు సంఘటితం కావాలి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : చేనేత కళాకారులు తమ సమస్యలపై సంఘటితం కావాలని సహకర్ భారతి ఆల్ ఇండియా అధ్యక్షులు అనంత కుమార్ మిషరా అన్నారు. భూధాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో గురువారము సహకర్ భారతి ఆల్ ఇండియా చేనేత విభాగం ఆధ్వర్యంలో బిజెపి చేనేత సెల్ జిల్లా కన్వీనర్ గంజి బసవలింగం అధ్యక్షతన ఏర్పాటుచేసిన చేనేత సమస్య లపై అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి ఆయన హాజరై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కళాకారుల సమస్యలను పరిష్కరించాలంటే క్రింది స్థాయిలో ఉన్న లక్ష మంది చేనేత కార్మికులు ఢిల్లీ జంతర్ మంతర్ వరకు వెళ్లి తమ గొంతును వినిపించాలని కోరారు. రేపటి పిల్లల భవిష్యత్తు కోసం చేనేత కళాకారులు సంఘటితంగా పోరాటం చేయాలని సూచించారు.చేనేత కళాకారులకు సహకర్ భారతి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహకర్ భారతి రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ,బీజేపీ పట్టణ అధ్యక్షులు డబ్బికారు సాహెష్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు చింతకింది రమేష్, బీజేపీ మాజీ సర్పంచ్ నోముల గణేష్, ఏలే బిక్షపతి, రుద్ర శ్రీశైలం, రుద్ర చెన్నకేశవులు, కడవేరు శేఖర్, ఏలే శ్రీనివాస్, గొలనుకొండ ప్రభాకర్, చేనేత కళాకారులు పాల్గొన్నారు.

# త్రిఫ్ట్ పథకాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనసాగించాలి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : చేనేత కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న త్రిఫ్ట్ పథకాన్ని గత ప్రభుత్వంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనసాగాయో అలాగే కొనసాగించాలని బిఆర్ఎస్ నాయకులు చింతకింది కిరణ్ అన్నారు. గురువారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ఆచార్యకొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జియో ట్యాగ్ కలిగిన వ్యక్తి కింద ఇద్దరు అనుసంధానంగా డబ్బులు జమ చేసుకోవడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం జియో ట్యాగు కలిగి ఉన్నటు వంటి అనుసంధానంగా ఒకరికి మాత్రమే అవకాశం కల్పిస్తుందన్నారు. రెండు నెలలకోసారి ఎంక్వయిరీ అంటూ కార్మికులను భయోందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా పథకాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నల్ల లక్ష్మణ్, నాయకులు గుండు ప్రవీణ్, సిద్దుల ప్రభాకర్, చేనేత కార్మికులు భాస్కర్, సామల విజయ్, గుజ్జ లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షులు భారత భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దగట్టు కమిటి సభ్యులు

సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ ః ఈనెల 16 నుంచి ప్రారంభం కానున్న తెలంగాణ రెండో అతిపెద్ద జాతర పెద్దగట్టు శ్రీలింగమంతుల స్వామి జాతరకు మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి పెద్దగట్టు కమిటి సభ్యులు జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో పోలెబోయిన నర్సయ్య యాదవ్, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో పైపులు వేయించిన ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం దాతర్‌పల్లి గ్రామంలో సాగు నీరు కోసం రైతులు, గ్రామస్తుల, కోరిక మేరకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నీటి విడుదల చేస్తున్న సందర్భంలో దాతర్ పల్లి గ్రామంలోని గీతా కార్మికులకు, వ్యవసాయ రైతులకు వాగులో రాకపోకలకు ఇబ్బంది ఉండటంతో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సొంత నిధులతో పైపులు వేయించడం జరిగింది. అదేవిధంగా నీటి విడుదలకు సంబంధించిన 2 కెనాల్ దగ్గర నుండి జంగం పల్లి వైపు వెళ్లే నీటి కాలువ పూడుక తీత పనులును గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కల్నే భాస్కర్ తన సొంత ఖర్చులతో చేయించారు.

# మిట్స్ కళాశాలలో హరితహారం





చిలుకూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని స్థానికమిట్స్ కళాశాలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా కళాశాల నందు సాంకేతిక విద్యతోపాటు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం చేపట్టారు. హరిత ఫౌండేషన్ హైదరాబాద్ మరియు మిట్స్ కళాశాల బృందం మొక్కలు నాటి వాటి యొక్క పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు అయినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హరిత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పని రాజ్ కుమార్ జెఎన్‌టియు హెచ్ ఫార్మర్ రిజిస్టర్ డాక్టర్ మంజూరు హుస్సేన్ విచ్చేశారు వారు మాట్లాడుతూ విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసం, పర్యావరణ కూడా ముఖ్యమైన అని అన్నారు మంజూరు హుస్సేన్ మాట్లాడుతూ విద్య, నైపుణ్యం ముఖ్యమైన నైపుణ్యం అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ కేశవరెడ్డి మాట్లాడుతూ పర్యావరణం బాగుంటే ఆ యొక్క ప్రదేశం అందులో ఉన్న జీవరాశి అభివృద్ధి చెందుతుందని అన్నారు అనంతరం కళాశాలలో250 మొక్కలను కళాశాల బృందం నాటారు హరిత ఫౌండేషన్ హైదరాబాద్ వారు విద్యార్థులకు250 బ్యాగులు250 టీ షర్ట్స్ విద్యార్థులకు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మధిర ప్రీతి రెడ్డి వైస్ చైర్మన్ మధిర గౌతమ్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ ఎస్ నర్సిరెడ్డి ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ బి.రాము, ఏవో బి.శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# హై బిజ్ టీవీ బిజినెస్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ 2వ ఎడిషన్ గ్రాండ్ సక్సెస్

## కార్యక్రమంలో పాల్గొన్న, ఐటీ, పరిశ్రమలు వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

## హెచ్ఐసీసీ నోవాటెల్ లో కార్యక్రమ నిర్వహణ,60కి పైగా పురస్కారాలు అందజేత



హైదరాబాద్,మేజర్ న్యూస్: హై బిజ్ టీవీ బిజినెస్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ 2వ ఎడిషన్ విజయవంతం చేశారు. గురువారం హైదరాబాద్ హెచ్ఐసీసీ నోవాటెల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ రకాల వ్యాపారాల్లో రాణిస్తున్న సంస్థలు, వ్యక్తులకు హై బిజ్ టీవీ బిజినెస్ ఎక్స్ లెన్స్ అవార్డులను అందజేశారు. 60కి పైగా పురస్కారాలు అందులో ఉన్నాయి. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ,టీజీఐఐసీ వైస్ ఛైర్మన్, ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ లయన్ వై కిరణ్ (హానరరీ కాన్సుల్ ఆఫ్ బల్గేరియా, సీఈవో - సుచిరిండియా గ్రూప్), రవీందర్ రెడ్డి (మార్కెటింగ్ డైరెక్టర్ - భారతి సిమెంట్),వేణు వినోద్ (మేనేజింగ్ డైరెక్టర్ -సైబర్ సిటీ బిల్డర్స్, డెవలపర్స్), వంశీకృష్ణ మారెళ్ల (ఛైర్మన్ - మహా న్యూస్),ఎం.రాజ్ గోపాల్ (మేనేజింగ్ డైరెక్టర్ - హై బిజ్ టీవీ- తెలుగు నౌ),డాక్టర్ జె. సంధ్యారాణి (మేనేజింగ్ డైరెక్టర్ -హై బిజ్ టీవీ ఎల్.ఎల్.పి) తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వాణిజ్యం, వ్యాపారం లేకుండా.. ప్రభుత్వాలు, వ్యవస్థలు నడువలేవని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. అలాంటి కీలక రంగాల్లో అమూల్యమైన సేవలు అందించిన వారిని హై బిజ్ టీవీ గుర్తించి అవార్డులు ఇవ్వడం గొప్ప విషయమని కొనియాడారు. దీన్నొక మంచి ప్రయత్నంగా అభివర్ణించారు. ఇందుకోసం కృషి చేస్తున్న హై బిజ్ టీవీ యాజమాన్యానికి,సిబ్బందికి అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం.. వ్యాపార రంగాభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించిందని, రాష్ట్ర ప్రగతికి యువ నాయకత్వం కృషి చేస్తోందని తెలిపారు. 2023లో తెలంగాణ అభివృద్ధి 2ఎక్స్ గా ఉంటే.. రాబోయే నాలుగేళ్లలో దాన్ని 10ఎక్స్ చేరుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయబోమని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. తెలంగాణకు పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని, దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో 1.7 లక్షల కోట్ల ఇన్వెస్ట్ మెంట్స్ ను మన రాష్ట్రం సాధించడమే అందుకు నిదర్శనమని గుర్తు చేశారు. పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు రాష్ట్రానికి ఆదాయాన్ని సమకూర్చడంలో కీలకంగా ఉంటున్నారని ఆయన తెలిపారు. అలాంటి వారిని హై బిజ్ టీవీ ప్రోత్సహించి.. అవార్డులతో సత్కరించడం గొప్ప విషయమని ప్రశంసించారు. పారిశ్రామిక రంగాభివృద్ధికి ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. హై బిజ్ టీవీ బిజినెస్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ లో భాగంగా 11 మందికి లెజెండ్ పురస్కారాలను అందజేశారు. అలాగే సీఎస్ఆర్ కేటగిరీలో ఉత్తమ గ్రూప్ గా ఐటీసీకి అవార్డు దక్కింది. దీనిపై పురస్కార గ్రహీతలు సంతోషం వ్యక్తం చేశారు. వ్యాపార రంగంలో రాణిస్తున్న వారిని గుర్తించి హై బిజ్ టీవీ ఇలా సత్కరించడం సంతోషకరమని చెప్పారు. రాబోయే రోజుల్లో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

# వర్గీకరణ చట్టరూపం దాల్చకముందే లోపాలను సరిజేయాలి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఎస్సీలలోని అన్ని కులాలకు తహసీల్దార్ ద్వారా కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని, వర్గీకరణ చట్టరూపం దాల్చకముందే లోపాలను సరిచేయాలని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. షమీమ్ అక్తర్ నివేదికలో లోపాలు ఉన్నాయని అన్నారు. గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో మిత బియ్యాల్వార్ సంఘం అధ్యక్షుడు యంద్రపల్లి రాంబాబు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎస్సీలలోని కొన్ని కులాలకు తహసీల్దార్ ద్వారా చాలా కులాలకు ఆర్డీవో కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని, వీటిని పరిష్కరించేందుకు అన్ని కులాలకు తహసీల్దార్ ద్వారా ధృవీకరణ పత్రాలు జారీ చేసే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలన్నారు. గ్రూప్ 2 లో ఉన్న ఇబ్బందులను ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లామని, వాటిని సవరించి అన్ని కులాలకు న్యాయం చేయాలన్నారు. ఉప కులాలైన నేతకాని, ఒలియా దాసరి వంటి కులాలకు అన్యాయం జరిగిందని న్యాయం చేయాలన్నారు. మహార్, నేతకాని, గోసంగి కులాలు మాల కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటున్నారని, అవసరం అయితే మాలలను డి గ్రూప్లో చేర్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్ల ద్వారా అభివృద్ధి చెందిన అధికారులు అన్ని రంగాలలో వెనుకబడిన డక్కలి వంటి కులాలను దత్తతను తీసుకుని వారి అభివృద్ధికి సహకరించాలన్నారు. రాబోయే రోజుల్లో అట్టడుగులో ఉన్న అన్ని కులాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఉమ్మడి రిజర్వేషన్ల ద్వారా నష్టం వారికి వర్గీకరణ ద్వారా కూడా నష్టపోకుండా తగు న్యాయం చేస్తామన్నారు. మాదిగలతో పాటు అన్యాయానికి గురైన అన్ని కులాల పక్షాన పోరాడుతామని మిత అయ్యల్వార్ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వెంకటేశం, ప్రొఫెసర్ శ్రీనివాస్, జర్నలిస్టు ఇస్మాయిల్, కృష్ణ ,బాలకృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య బాలరాముడిని దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి గురువా రం తన కుటుంబ సభ్యులతో కలిసి అయోధ్య బాలరాముడిని దర్శనం చేసుకు న్నారు. ఆయనతో పాటు తన సతీమణి మర్రి మమత రెడ్డి, కుమారుడు ధీరెన్ రెడ్డి, మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తదితరులు అయోధ్య బాలరాము డిని దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా మల్కాజిగిరి నియోజక వర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ శ్రీరామున్ని కోరుకున్నానని తెలిపారు.



# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సరోజినీ నాయుడు జయంతి వేడుకలు



కొండాపూర్,మేజర్ న్యూస్ : స్వాతంత్ర్యసమర యోధులను ఆదర్శంగా తీసుకొని దేశానికి సేవ చేయాల్సిన సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు.గురువారం స్వాతంత్ర సమర యోధురాలు సరోజినీ నాయుడు జయంతి వేడుకలు కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ లోని ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై సరోజినాయుడు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరోజిని 1879 ఫిబ్రవరి 13న హైదరాబాద్లోని ఒక బెంగాలీ కుటుంబంలో జన్మించారు. చివరికి బ్రిటిష్ వారి నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికి భారత జాతీయ కాంగ్రెస్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. నేటి మహిళా నాయకురాళ్ళు ఆవిడ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, మహిళా సంపూర్ణ అక్షరాస్యతకు, ఇంటా, బయటా మహిళల భద్రతకు, సంక్షేమానికి, సంపూర్ణ మహిళా సాధికారతకు కృషి చేయడమే ఆమెకు మనమిచ్చే నిజమైన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంగ్ల అధ్యాపకులు సుబ్బలక్ష్మి, ఆర్. మంగ, మాధురి, మధుసూదన్ రెడ్డి తదితర అధ్యాపకులు, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఘంటసాల' పాటలు... 'పంచామృతం'..!

## కార్పొరేటర్ గున్నాల సునీతయాదవ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సినీ గాయకుడు, సంగీత దర్శకుడు, పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు తెలుగు వారి హృదయాలలో పదిలంగా ఉంటారని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. ఘంటసాల వెంకటేశ్వర రావు 51వ వర్ధంతి సందర్భంగా జాతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యం లో మౌలాలి డివిజన్ పరిధిలోని ప్రశాంత్ గార్డెన్ లో నిర్వహించిన సంగీత విభావరి కార్యక్ర మానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరైనారు. దైవభక్తి, దేశభక్తి ప్రధాన అంశంగా పాటల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ దంపతులు మాట్లాడుతూ... తెలుగు పాట ఉన్నంత వరకూ 'ఘంటసాల' ప్రతి తెలుగు వారిలో చిరంజీవిగా నిలిచి ఉంటారన్నారు. ఆయన పాడిన పాటలు నాడు-నేడు తెలుగు సంగీత అభిమానులకు పంచామృతం అన్నారు. ఆయన పాడిన పాటలను తెలుగు వారు ఎన్నటికి మరచి పోలేరని అన్నారు. తన మధురమైన గాత్రంతో ఘంటసాల వేలాది పాటలు పాడి, తెలుగు వారి మదిని మైమరిపించారని తెలిపారు. దాదావు నాలుగు గంటలు సాగిన ఈ సంగీతవిభావరి ఆహుతులను అసాంతం అలరించింది. ఈ కార్యక్రమంలో ఎక్కువ మంది పిల్లలు పోటీకి హాజరవడం సంతోషించదగ్గ పరిణామం.

# వేసవి సెలవుల్లో కాశ్మీర్ టూర్

## అందరికి అందుబాటులో 33 శాతం సబ్సిడీతో..



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఈ వేసవి కాలంలో 33 శాతం సబ్సిడీతో 'కాశ్మీర్ టూర్' విహార యాత్రికులకు మధురానుభూతి కలగజేయనున్నట్లు భారతీయ రైల్వే సౌత్స్టార్ రైల్ ప్రతినిధి విఘ్నేష్ తెలిపారు. ఇండియన్ రైల్వేలు, భారత్ గౌరవ్ ట్రైన్ ఆపరేటర్ సౌత్ స్టార్ రైల్, టూర్ టైమ్స్ ఇండియాతో కలిసి కాశ్మీర్, ఆగ్రా, ఢిల్లీ, అమృతసర్ వంటి ప్రముఖ గమ్యస్థానాలకు వేసవి సెలవుల ప్రత్యేక రైలు టూర్ కలదన్నారు. ఈ 15 రోజుల ప్రత్యేక ప్యాకేజీ ఏప్రిల్ 2, 2025న ప్రారంభమవుతుందని తెలిపారు. బుకింగ్లు ఇప్పుడు ఓపెన్ అయ్యాయన్నారు. 1ఏసీ, 2ఏసీ, 3ఏసీ, స్లీపర్ కోచ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎంటర్టైన్మెంట్ సిస్టమ్, సీసీటీవీ కెమెరాలు, టూర్ మేనేజర్, హౌస్కీపింగ్, భద్రతా సిబ్బందితో అత్యంత సురక్షితంగా ప్రయాణం చేయవచ్చన్నారు. సైట్సీయింగ్, హోటల్ వసతి, రాత్ర బస ఉంటుందన్నారు. ప్రయాణం అంతటా దక్షిణ భారతీయ భోజనం కలదన్నారు. పర్యాటక ప్రాంతాల సందర్శన సమయంలో లగేజీని కోచ్లో ఉంచే సౌకర్యం ఉందన్నారు. ఈ పర్యటన వృద్ధుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిందని తెలిపారు. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎల్టీసీ, ఎల్ఎఫ్సీ సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. ఈ ప్రత్యేక ప్యాకేజీ 3ఏసీ రూ.49,900, 2ఏసీ రూ.60,100, 1ఏసీ రూ.65,500 కలదన్నారు. బుకింగ్ కోసం .., ఫోన్ నెంబర్ 7305 85 85 85లో సంప్రదించాలని కోరారు.

# మంత్రి ఉత్తమ్ సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌ః రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో శ్రీ సీతారాచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.పట్టణ పరిధిలోని ఫణిగిరి రామస్వామి గట్టు వద్ద జరుగుతున్న శ్రీ సీతారాచంద్రస్వామి కళ్యాణోత్సవాల సందర్భంగా గురువారం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులను పూలమాలలు,శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ గౌడ సొసైటీ అధ్యక్షుడు వల్లపుదాసు కృష్ణగౌడ్, మాజీ కౌన్సిలర్ తేజావత్ రవినాయక్,కడియాల రామకృష్ణ, మంత్రి ప్రగడ సుందర్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో

# బీజెపి అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలి

### - మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌ః త్వరలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించేందుకు పార్టీ నాయకులు,కార్యకర్తలు కృతనిశ్చయంతో పనిచేసేందుకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే ,బిజెపి రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి కోరారు.గురువారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం,వరంగల్, నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏ ఎన్నికలు జరిగిన బిజెపి ప్రభంజనం సృష్టిస్తున్నది, ఇందుకు నిదర్శనం ఢిల్లీలో ఇటీవల వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బిజెపి గె లుపే అన్నారు.ఖమ్మం,వరంగల్, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బిజెపి పార్టీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యారెడ్డి,అసెంబ్లీ ప్రభారీ రుక్మారావు,బిజెపి నాయకురాలు చల్లా శ్రీలతారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు,మండల అధ్యక్షులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడికి ఆర్థిక సహాయం

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌ః మండల పరిధిలోని వేపలసింగారం గ్రామానికి చెందిన ఉల్లెందుల రాజేష్ గత కొంత కాలంగా అనార్యోగంతో బాధపడుతుండటంతో హుజూర్‌నగర్ ముత్తూట్ ఫైనాన్స్ వారి ఎం.జార్జి ఫౌండేషన్ ద్వారా రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని బ్రాంచ్ మేనేజర్ పి.నరేష్ రాజేష్‌కు గురువారం అందచేశారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న



వారికి ముత్తూట్ ఫైనాన్స్ వారి పౌండేషన్ ద్వారా ఆర్థిక సహాకారం అందిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, మౌలాలి,మాలోతు శంకర్,వడ్లానపు సత్యనారాయణ,వెంకన్న, లక్ష్మీ నారాయణ, ఫరీద్,చక్కర రామిరెడ్డి, ఉల్లెందుల అంకమ్మ పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి ఘనస్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు



చింతలపాలెం,మేజర్‌న్యూస్‌ః హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో గురువారం ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహా వేడుకల్లో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డికి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌రెడ్డి చింతలపాలెం మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం ఈ నెల 18వ తేదీ తరువాత మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు,పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను కాపాడుకుంటామని మండల బిఆర్ఎస్ నాయకులకు తెలియజేశారు.

# సురక్షిత మంచినీటిని ప్రజలందరూ ఉపయోగించుకోవాలి



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః సువెన్ ఫార్మసుటికల్స్ వారి సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా వస్త్రంతండలో నిర్మించిన సురక్షిత మంచినీటి ప్లాంట్‌ను ప్రజలు ఉపయోగించుకోవాలని సువెన్ కంపెనీ అసోసియేషట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు అన్నారు. గురువారం కంపెనీ ఆధ్వర్యంలో నిర్మించిన సురక్షిత మంచినీటి పథకాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి స్థలం వితరణ చేసిన మాజీ కౌన్సిలర్ ధరావత్ నీలాబాయి కుటుంబ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తమ సంస్థ ద్వారా ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లో ప్రజలందరు సురక్షిత మంచినీటిని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు హెచ్ఆర్ అడ్మినిస్ట్రేషన్ సీనియర్ మేనేజర్ బి వెంకటరమణ, డిప్యూటి మేనేజర్ డి సైదులు, ఫెసిలిటి మేనేజర్ జీవన్ నాయక్, బానోతు కృష్ణ, వస్త్రంతండ అసోసియేషన్ పెద్దలు, మాజీ కౌన్సిలర్ నీలాబాయి లింగనాయక్, సైదా నాయక్, మాజీ ఎంపిటిసి శంకర్ నాయక్, ధరావత్ శివరాం నాయక్, సేవియా నాయక్, ఆలియా నాయక్, వార్డు ప్రజలు, సువెన్ సిబ్బంది సైదులు పాల్గొన్నారు.

# పగిడిమర్రిలో వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం

కనగల్,మేజర్‌న్యూస్‌ః మండలంలోని పగిడిమర్రి గ్రామంలో బ్రహ్మంగారీ ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీశ్రీశ్రీ గొవిందాంబ వీరబ్రహ్మేంద్రస్వామి




కళ్యాణంను వైబవంగా నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణ తంతులో పాల్గొన్నారు.కళ్యాణంకు పట్టువస్త్రాలను,తలంబ్రాలను బత్తినోజు భూషణచారీ భాగమ్మ,కాంతాచారి రాణీ దంపతులు స్వామివారికి అందజేసారు.అనంతరం భక్తులకు పోలిహోర,తీర్థప్రసాదాలు పంపిణీ చేసారు.సాయంత్రం ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో రథోత్సవం జరిపారు.రేపు అనగా శుక్రవారం అగ్నిగుండాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని కమటి సభ్యులు వివరించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గోలి జగాల్‌రెడ్డి రజీత,గోలి నర్సిరెడ్డి భాగ్యమ్మ,సుంకిరెడ్డి కృష్ణారెడ్డి కృష్ణవేణీ,ఇడుకుళ్ళ రవీందర్,మాజీ ఎంపీటీసీ సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి,నాయకులు సుంకిరెడ్డి కేశవరెడ్డి,సింగం మల్లేష్,సింగం సత్తయ్య,కుక్కల శేఖర్‌రెడ్డి,కోట్ల వెంకన్న,శన్ముఖచారి,గ్రామ పెద్దలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృాఎష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ – బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృాఎష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృాఎతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృాఎద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య వుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి జానా రెడ్డి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా పట్టణంలోని వజ్ర తేజ రైస్ క్లస్టర్‌లో ప్రముఖ వ్యాపారవేత్త చిట్టిప్రోలు యాదగిరి ద్వితీయ కుమారుడు హేమంత్-అనూష వివాహ వేదికకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, జానారెడ్డి తనయుడు స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, ప్రముఖ విద్యా సంస్థ చైర్మన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశాలను అనుకూలంగా మార్చుకొని ముందుకు సాగాలి

## ఎస్సై ఆంజనేయులు




సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః విద్యార్థులు తమకు అందివచ్చిన అవకాశాలను అనుకూలంగా మార్చుకొని జీవితంలో ముందుకు సాగాలని సూర్యాపేట టూ టౌన్ ఎస్సై ఆంజనేయులు చెప్పారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావుపూలే వెనుకబడిన తరగతుల గురుకుల కళాశాలలో వ్యవస్థాపకతపై రెండు రోజుల అవగాహన సదస్సును మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ ఎంటర్ప్రెన్షిప్ డెవలప్మెంట్ వారు పీపుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో భాగంగా ఈ ప్రోగ్రాంలో పాల్గొన్నటువంటి విద్యార్థినిలందరికి గురువారం సర్టిఫికెట్స్ పంపిణీ కార్యక్రమం ఫౌండేషన్ చైర్మన్ యాతాకుల సునీల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి యువత ఏదో ఒక నైపుణ్యంలో శిక్షణ పొందాలని తద్వారా స్వయం ఉపాధి చేసుకోవాలని, అన్ని రకాల అవకాశాలను తమకు అనుకూలంగా మలుచుకొని ముందుకు వెళ్ళాలని, విద్యార్థులు ఈలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భాషపంగు జ్యోతి, కొలను కోటేష్, మాజీ కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య, జ్యోతి కరుణాకర్, గోల్డ్‌మెడలిస్ట్ సీనియర్ జర్నలిస్టు డాక్టర్ కృష్ణ బంటు, సుంకరి రమేష్, యాతాకుల రాజయ్య మాదిగ, ఆకారపు పరిపూర్ణ చారి, భూపతి నారాయణ గౌడ్, బొప్పంగు అంబేద్కర్, యాతాకుల రుద్రమదేవి, షేక్ పాష, పడిదల ప్రసాద్, పూర్ణ శశికాంత్, బిక్షపతి, కళాశాల సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతోనే భూ సమస్యలు పరిష్కారం

## రైతు అభివృద్ధి కమిషన్ సభ్యులు భూమి సునీల్





మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ధరణిలో లక్షలాదిగా పెండింగ్లో ఉన్న కేసులు నూతన భూభారతి చట్టంతోనే పరిష్కారం లభిస్తుందని రైతు అభివృద్ధి కమిషన్ సభ్యులు భూమి సునీల్ పేర్కొన్నారు. నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం నామాపురం గ్రామంలో బుధవారం సాగు సమస్యలపై లిప్స్-గ్రాస్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో భూభారతి వ్యవసాయ చట్టాలపై 19వ రోజు అవగాహన సదస్సును ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కంచుకట్ల సుభాష్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూమి సునీల్ పాల్గొని వ్యవసాయ భూమి భూభారతి చట్టాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని 28 రాష్ట్రాల వ్యవసాయ చట్టాలను అధ్యయనం చేసి తెలంగాణలో నూతనంగా భూభారతి చట్టాన్ని అమలుకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. ధరణిలో పెండింగ్లో ఉన్న లక్షలాది కేసుల పరిష్కారానికి నూతన భూభారతి చట్టం తోనే పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రతి రైతుకు చట్టం తెలిస్తేనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ధరణి చట్టం ఏర్పడిన తర్వాతనే రాష్ట్రంలో రైతులకు భూ సమస్యలు పెరిగాయి అన్నారు. ధరణిని అడ్డం పెట్టుకుని సంపన్నులే లాభపడ్డారని పేదవానికి న్యాయం జరగలేదన్నారు. పేదలకు భూమిపై హక్కులు కోసం భూభారతి చట్టంలో అనేక మార్పులు చేర్పులు చేశామని చట్టం అమలుకు తాసిల్దార్ ఆర్డీవోలకు ప్రత్యేక అధికారాలను చట్టంలో పొందుపరిచినట్లు తెలిపారు. 1950 నుండి భూమిని కొనుగోలు చేసిన సాధారణ భూములు నేటికీ రికార్డుల్లోకి ఎక్కలేదన్నారు. 2020లో దరఖాస్తు చేసుకున్న సాదా బైనవాళ్లకు పరిష్కారం కొత్త చట్టంలో లభిస్తుందన్నారు. రైతులు విత్తన చట్టం తెలిస్తే ఏ ఒక్క రైతు కూడా పంట నష్టం జరగకుండా నష్టపరిహారం పొందే విధంగా చట్టంలో లొసుగులు ఉన్నాయన్నారు. ప్రతి రైతు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే పంట నష్టం జరిగిన ప్రతి రైతు కన్జ్యూమర్ ఫోరం కెళ్ళి నష్టపరిహారం పొందే విధంగా చట్టాలు ఉన్నాయని అన్నారు. భూమి ఉన్న ప్రతి రైతు తల ఎత్తుకొని విధంగా న్యాయ నిపుణుల చేత భూభారతి చట్టం రూపకల్పన జరిగిందని తెలిపారు. ఒకటి రెండు నెలల్లో రాష్ట్రంలో భూభారతి చట్టం అమలయితే దేశానికి రైతే రాజు అని ఉద్ఘాటించారు. ఈ సదస్సులో రైతులు అడిగిన పలు భూ సమస్యల కు భూమి సునీల్ పరిష్కారం మార్గం చెప్పారు. దీంతో రైతులు భూమి సునీల్ ఫోన్ నెంబర్ను తీసుకుని అతనికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో తెలంగాణ సోషల్ మీడియా ఫోరం ప్రతినిధులు కరుణాకర్ దేశాయ్ అడ్వకేటు జీవన్ తో పాటు సీనియర్ జర్నలిస్టు శిరం దాస్ ప్రవీణ్ కుమార్, నామాపురం మాజీ సర్పంచ్ కంచుకట్ల సంపత్, రైతులు కంచుకట్ల యాదయ్య భీమనపల్లి ధర్మయ్య, భీమనపల్లి రాములు, మర్రిగూడ పిఎసిఎస్ డైరెక్టర్ పగడాల లింగయ్య, సీనియర్ జర్నలిస్టు మహేశ్వరం సతీష్, రైతులు జాజుల యాదయ్య, రామ కృష్ణయ్య, నడ్డి లచ్చయ్య, జనగాం యాదయ్య, హైదరాబాద్ జంగయ్య, గొట్టిముక్కుల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న విగ్రహా ఏర్పాటుకు సహకరించాలి

## యాదగిరిగుట్టలో వడ్డెర సత్రం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పల్లపు బాలయ్య అధ్యక్షతన గుట్ట పట్టణ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పీట్ల మల్లేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్, లక్ష్మీ నరసింహస్వామిని దర్శనం చేసుకుని, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వడ్డెర సంఘం జెండా ఆవిష్కరణ, వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటు చేయుట గురించి వారితో చర్చించడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్న ఎన్నికల మేనిఫెస్టో పొందుపరిచిన విధంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.యాదగిరిగుట్ట సన్నిధిలో వడ్డెర సత్రానికి భూమిని కేటాయించాలని సత్రానికి సరిపడా నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. వడ్డెరను వెంటనే ఎస్టీల చేర్చాలి, వడ్డెర కార్పొరేషన్ తక్షణమే ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికలలో మా వడ్డెరలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి టికెట్లను వడ్డెరలకు కేటాయించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మా వడ్డెరలు ప్రమాదవశాస్తూ మరణిస్తే ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ బీమా ఎక్స్‌గ్రేష్‌ను 20 లక్షలు ప్రకటించాలని, బండ క్వారీల పైన పూర్తి హక్కు వడ్డెరకు కల్పించి,ప్రభుత్వం అందించే పథకాలలో మా వడ్డెరలకు అధిక శాతం ప్రాధాన్యత ఇవ్వాలనీ,ప్రభుత్వం అందించే రేషన్ కార్డులు మా వడ్డెలకు అందరి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దండుగుల మహేష్, జిల్లా గౌరవాధ్యక్షుడు దండ్ల వెంకటయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి సురేష్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పల్లపు తిరుపతి,జిల్లా ఉపాధ్యక్షులు బోదాస్ మహేష్, ఆలేరు నియోజకవర్గ అధ్యక్షుడు దండ్ల భానుచందర్, గుట్ట మండల అధ్యక్షుడు గండ్ల బాలనరసింహ, పట్టణ అధ్యక్షుడు ఆలకుంట శ్రీనివాస్, శివరాత్రి మహేష్, శివరాత్రి స్వామి, శివరాత్రి మల్లేష్, బోదాస్ దుర్గయ్య, శివరాత్రి శివ, పల్లపు మహేష్, బోదాస్ లింగయ్య, కొమ్మరాజుల వేములయ్య, కొమ్మరాజుల రాజు ఆ మాట సైదులు తదితరులు పాల్గొన్నారు.

